మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 83 | బుధవారం | 03 - 09 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలి



3లో..

- ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా కఠినంగా వ్యవహరించాలి
- ఈసారి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు ఏపీకి వచ్చాయి
- ఎంత వినియోగం జరుగుతుందో లెక్కించాలని సూచన
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



## ఎరువులు పక్కదారి పట్టకుండా

# చర్యలు తీసుకోండి

మన గళం, అమరావతి : ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(మంగళవారం) సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు సీఎం చంద్రబాబు. ఎరువుల లభ్యత, సరఫరా, ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈసారి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు ఏపీకి వచ్చాయని తెలిపారు అధికారులు. ఈ క్రాప్ ద్వారా ఎంత సాగవుతుంది.. ఎంత వినియోగం జరుగుతుందో లెక్కించాలని సూచించారు. పంటల సాగు, సరఫరా, లభ్యత, వినియోగంపై నిరంతరం పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించిన రైతులకు పలు రకాల సబ్సిడీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉద్యాన పంటలకు ఆయా పంటల సాగు ఖర్చుల ప్రకారం అన్నదాతలకు మద్దతు ధర దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్లపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు సీఎం. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని... వీటిని తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు తెగుళ్లు వ్యాపించకుండా పరిహారం చెల్లించి అయినా తెగులు వచ్చిన పంటను వెంటనే తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.



## ఆర్థిక స్వార్థంతో ప్రపంచ

# దేశాలు సతమతం

**భారత్ మాత్రం 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించిందన్న ప్రధాని**

**భారత్‌పై ప్రపంచానికి నమ్మకం పెరిగిందన్న మోదీ**

మన గళం డెస్క్ : ప్రపంచంలోని అనేక దేశాలు 'ఆర్థిక స్వార్థం' కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంటే, భారత్ మాత్రం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'సెమికాన్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ప్రపంచం అనిశ్చితిలో ఉన్నప్పటికీ భారత్

2 లో..

## మోదీపై ట్రంప్ సలహాదారు

# తీవ్ర వ్యాఖ్యలు

### పుతిన్‌తో కలవడం సిగ్గుచేటంటూ ఫైర్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో భారత్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లతో భేటీ కావడాన్ని ఆయన 'సిగ్గుచేటు'గా అభివర్ణించారు. ప్రధాని మోదీ.. పుతిన్, జిన్‌పింగ్‌లతో జతకట్టడం సిగ్గుచేటు. ఆయన ఏం ఆలోచిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. రష్యాతో కాకుండా మాతో కలిసి ఉండాల్సిన అవసరం ఉందని ఆయన త్వరలోనే గ్రహిస్తారని ఆశిస్తున్నాం" అని నవారో అన్నారు. భారత్‌పై ట్రంప్ ప్రభుత్వం టారిఫ్‌ల బాంబు పేల్చిన నాటి నుంచి పీటర్ నవారో తరచూ భారత్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. రష్యా నుంచి భారత్

2 లో..

## అమల్లోకి వచ్చిన

# కొత్త బార్ పాలసీ

**ఉదయం 10 నుంచి అర్ధరాత్రి 12 వరకు బార్లకు అనుమతి**



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ప్రియులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా బార్ల నిర్వహణ వేళలను పొడిగిస్తూ కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం, ఇకపై బార్లు ఉదయం 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఈ

2 లో..



## బుగ్గలేటిపల్లిలో మంత్రి

# లోకేశ్ ప్రజాదర్బార్


**- మంత్రిని కలిసేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు**

మన గళం, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కడప జిల్లా పర్యటనలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రాధాన్యతనిచ్చారు. మంగళవారం కమలాపురం నియోజకవర్గంలోని బుగ్గలేటిపల్లి క్యాంపు కార్యాలయంలో 69వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను

2 లో..

## చనిపోయిన నా తల్లిని

# అవమానించారు



### - ఆర్జేడీ- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్

మన గళం, న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిపై కొందరు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయా ంశమ య్యాయి. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై ప్రధాని తాజాగా స్పందించారు. ఇటీవలే బీహార్‌లో నిర్వహించిన సమావేశాల్లో విపక్షాలు చనిపోయిన తన తల్లిని లక్ష్యంగా చేసుకున్నాయని మండిపడ్డారు. తన తల్లిని అవమానిస్తూ మాట్లాడారని, ఆమెకు అవమానం జరిగిందన్నారు. ఈ మేరకు ఆర్జేడీ-కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో మండిప డ్డారు. 'అమ్మే మన ప్రపంచం. అమ్మే మన ఆత్మగౌరవం. బీహార్‌లో ఆర్జేడీ-కాంగ్రెస్ నిర్వహించిన సమావేశాల్లో విపక్షాలు చనిపోయిన నా తల్లిని లక్ష్యంగా చేసుకున్నారు. మా అమ్మను అవమానిస్తూ

2 లో..



## వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన జగన్

మన గళం డెస్క్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, అభిమానులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ దంపతులు, కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ అర్ధాంగి విజయమ్మ, వైఎస్ భారతి,

2 లో..

## 54వ పుట్టినరోజు జరుపుకున్న పవన్ కళ్యాణ్



మన గళం, అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మంగళవారం తన 54వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నటుడు-రాజకీయ నాయకుడైన పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో సినీ సెలబ్రిటీలతో పాటు రాజకీయ నేతలు.. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్

2 లో..



## ప్రజల గుండెల్లో నాన్న ఇప్పటికీ బతికే ఉన్నారు : షర్మిల

మన గళం డెస్క్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఘన నివాళులు అర్పించారు. తన తండ్రి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఇప్పటికీ ఎందరో తమ ఇళ్లలో దేవుడిగా పూజిస్తున్నారని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "వైఎస్ఆర్ గారిది అద్భుతమైన జీవితం. దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు. ఆయన మరణించి 16 ఏళ్లు అయినా నేటికీ ప్రజల గుండెల్లో

2 లో..

## ఆర్థిక స్వార్థంతో ప్రపంచ దేశాలు సతమతం

ఆర్థికంగా బలంగా నిలబడిందని అన్నారు. భారత్ ఇప్పుడు కేవలం బ్యాకెండ్ కార్యకలాపాలకు పరిమితం కాకుండా, సెమీకండక్టర్ల రూపకల్పన, తయారీ, ప్యాకేజింగ్ వరకు పూర్తిస్థాయి సామర్థ్యం గల దేశంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ వివరించారు. “భారత్‌పై ప్రపంచానికి నమ్మకం ఉంది. అందుకే సెమీకండక్టర్ల భవిష్యత్తును ఇక్కడ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయి” అని మోదీ అన్నారు.

అమెరికా వంటి దేశాలు అనుసరిస్తున్న టారిఫ్ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ (%బాజూ%) సదస్సులో కూడా సభ్య దేశాలు ఏకపక్ష ఆర్థిక ఆంక్షలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి. ఈ సదస్సులో మోదీతో పాటు చైనా, రష్యా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు. సెమీకండక్టర్ల రంగంలో వేగానికి అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకే ప్రభుత్వం ‘ఫైల్ నుంచి ఫ్యాక్టరీకి’ పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తోందని మోదీ తెలిపారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులన్నీ ఒకే చోట లభించేలా ‘నేషనల్ సింగిల్ విండో సిస్టమ్’ను అమలు చేస్తున్నామని, దీనివల్ల పెట్టుబడిదారులకు కాగితాల భారం తగ్గిందని వివరించారు. ఈ వృద్ధి పథంలోనే భారత్ త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బుగ్గలేటిపల్లిలో మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్



మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజాదర్బార్‌లో పలు కీలక సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. కమలాపురం నియోజకవర్గం, సీకే దిన్నె మండలం ఇప్పపెంట గ్రామానికి చెందిన 45 గిరిజన కుటుంబాలు తమను ఆదుకోవాలని మంత్రిని కోరాయి. బుగ్గమక ప్రాజెక్టు వద్ద తాము చదును చేసుకున్న 60 ఎకరాల పోడు భూములకు డీకే పట్టాలు మంజూరు చేయాలని విన్నవించుకున్నాయి. అలాగే కడప-పోరుమామిళ్ల రహదారిలో సిద్ధవటం పెన్నా నదిపై బ్రిడ్జి నిర్మించాలన్న తమ చిరకాల కోరికను నెరవేర్చాలని ఎస్. మోహన్ రెడ్డి అనే వ్యక్తి మంత్రికి విజ్ఞప్తి చేశారు. కొన్ని వ్యక్తిగత, సామాజిక సమస్యలను కూడా ప్రజలు మంత్రి ముందుంచారు. 2008లో ఏపీఐఐసీ సేకరించిన తమ భూమికి ఇంతవరకు నష్టపరిహారం అందలేదని కొప్పర్తి గ్రామానికి చెందిన చమిడిరెడ్డి జనార్దన్ రెడ్డి వాపోయారు. కడప నగరంలోని రజక కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అక్కాయపల్లె రజక సేవా సంఘం ప్రతినిధులు కోరారు. మరోవైపు, మండల స్థాయిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా జీతాలు చెల్లించాలని పంచాయతీ రాజ్ మండల లెవల్ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## మోదీపై ట్రంప్ సలహాదారు తీవ్ర వ్యాఖ్యలు


ముడి చమురును కొనుగోలు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఈ చమురు కొనుగోళ్ల ద్వారా వచ్చే ఆదాయంతోనే పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నారని ఆరోపించారు. గంటల్లోనే యుద్ధాన్ని ఆపగలనని ట్రంప్ గతంలో ప్రకటించినప్పటికీ, ఆ ఘర్షణను ముగించడంలో విఫలమయ్యారన్న వాస్తవాన్ని పక్కనపెట్టి నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. నవారో తన విమర్శలను ఇక్కడితో ఆపలేదు. గతంలో భారత్‌ను ‘టారిఫ్‌ల మహారాజా’ అని అభివర్ణించిన ఆయన ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు ఉన్న దేశాల్లో భారత్ ఒకటని అన్నారు. రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొని, శుద్ధి చేసి అధిక ధరకు విక్రయిస్తూ భారత్ ‘రష్యాకు లాండ్రోమాట్‌గా’ మారిందని ఆరోపించారు. అంతేకాకుండా, రాయితీపై వస్తున్న రష్యా చమురుతో ‘బ్రాహ్మణులు లాభపడుతున్నారని’ కులాల ప్రస్తావన తెచ్చి వివాదాన్ని మరింత తీవ్రతరం చేశారు. అయితే, అమెరికా చేస్తున్న ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. దేశీయంగా ఇంధన ధరలను అదుపులో ఉంచడం, మార్కెట్‌ను స్థిరీకరించడం కోసమే రష్యా నుంచి చమురు కొనాల్సి వస్తోందని భారత్ స్పష్టం చేసింది. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత జీ7 దేశాలు రష్యా చమురుపై బ్యారెల్‌కు 60 డాలర్ల ధరల పరిమితి విధించాయి. ఈ నిబంధనల ప్రకారమే భారత్ తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తోందని అమెరికా అధికారులు కూడా గతంలో అంగీకరించిన విషయం తెలిసిందే.

# వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన జగన్

ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రులు నారాయణస్వామి, అంజాద్ బాషా, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాథ్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, కోరుముట్ల శ్రీనివాసులు తదితరులు ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు.

# 54వ పుట్టినరోజు జరుపుకున్న పవన్ కళ్యాణ్

శుభాకాంక్షలు వివిధ రకాలుగా చెబుతూ సందడి చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు సంబంధించిన రీల్స్, వీడియోలు, వివిధ రకాల ఫోటోలతో సోషల్ మీడియా ఎక్కడ చూసినా పవన్ కళ్యాణ్ అనిపిస్తూ కళకళలాడుతోంది. అయితే పవన్ కళ్యాణ్ బర్త్ డే స్పెషల్ గా గీతా ఆర్ట్స్ రిలీజ్ చేసిన ఒక వీడియో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమాతో వెండి తెరపై అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్.. తనకంటూ ఓ పేజీ లిఖించుకున్నాడు. తనదైన నటనతో మేనరిజంతో హిట్ ఫ్లాప్ కి సంబంధం లేకుండా క్రేజ్ ను సొంత చేసుకున్నాడు. అందరికీ అభిమానులుంటారు.. కానీ పవన్ కళ్యాణ్ కి మాత్రమే భక్తులుంటారు. సెలబ్రిటీలు సైతం మేము పవన్ అభిమానులం చెప్పే ఘనతని సొంతం చేసుకున్న పవన్ కళ్యాణ్ కెరీర్ పీక్ స్టేజ్ లో ఉన్నప్పుడే.. ప్రజలకు ఏదో చేయాలంటూ రాజకీయాల్లో అడుగు పెట్టాడు. జనసేన పార్టీ పెట్టి.. గత ఎన్నిలల్లో నిలిచి గెలిచి నేడు ఏపీకి డిప్యూటీ సిఎం గా పదవిని చేపట్టి.. తనదైన శైలిలో పాలన చేస్తూ రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే ఇప్పుడు గీతా ఆర్ట్స్ స్పెషల్ విశేష్ తో రిలీజ్ చేసిన వీడియో పవన్ కళ్యాణ్ సినిమాలో డైలాగ్స్ తో .. అయన నేచర్ ని ఆలోచన తీరుని సిని ప్రముఖులు పవన్ కళ్యాణ్ గురించి చెప్పిన విషయాలను, రాజకీయ ప్రయాణం.. అన్నీ పొందుపరిచారు. బండ్ల గణేష్ చెప్పిన ఈశ్వరా పవనేశ్వరా అనే డైలాగ్ మొదలైన ఈ వీడియోలో పవన్ సినీ జీవితంతో పాటు రాజకీయ రంగంలోని ఒడుదొడుకులను కూడా చూపారు. ఈ వీడియోలో పవన్ జర్నీ సినిమాలోని ఎమోషనల్ డైలాగులు ఐకానిక్ క్షణాలు, సంభాషణలు, యాక్షన్ సన్నివేశాలు, జనసేనతో స్ఫూర్తిదాయకమైన ప్రయాణం, పవన్ స్పీచ్‌లు ఒకే చోట కనిపిస్తూ.. ఫ్యాన్స్ గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.



## చనిపోయిన నా తల్లిని అవమానించారు



మాట్లాడారు. ఇది నా తల్లికి జరిగిన అవమానం మాత్రమే కాదు. దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలకు జరిగిన అవమానం. వారి మాటలు నన్ను ఎంతో బాధించాయి. బీహార్ ప్రజలు కూడా అదే బాధలో ఉన్నారని నాకు తెలుసు. నా తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు. అయినా ఎందుకు ఇందులోకి లాగారు..?’ అంటూ మోదీ ఫైర్ అయ్యారు.

# ప్రజల గుండెల్లో నాన్న ఇప్పటికీ బతికే ఉన్నారు : షర్మిల

నిలిచిపోయారు. ఇప్పటికీ దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ గారి ఫోటో పెట్టి పూజిస్తున్నారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి గొప్ప పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టినవి. ఈ పథకాలతో లబ్ధి పొందని తెలుగు గడపే లేదు. వైఎస్ఆర్ గారిని గుండెల్లో పెట్టుకొని పూజించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. వైఎస్ఆర్ గారు చనిపోయాక ఆ బాధను జీర్ణించుకోలేక గుండె పగిలి 700 మంది చనిపోయారు. ఈ సందర్భంగా వారికి కూడా మనసారా నివాళులు అర్పిస్తున్నాం” అని షర్మిల పేర్కొన్నారు.

## అమల్లోకి వచ్చిన కొత్త బార్ పాలసీ

మేరకు నూతన బార్ పాలసీకి ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, ఇప్పటివరకు రాష్ట్రంలో బార్లు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మాత్రమే పనిచేసేవి. అయితే, నూతన పాలసీ ప్రకారం, బార్లు తెరిచే సమయాన్ని గంట ముందుగా ఉదయం 10 గంటలకు మార్చగా, మూసివేసే సమయాన్ని మరో గంట పాటు అర్ధరాత్రి 12 గంటల వరకు పొడిగించారు. ఈ మార్పుల వల్ల బార్ల నిర్వహణ సమయం రోజుకు రెండు గంటలు పెరిగింది. ఈ కొత్త బార్ పాలసీ సెప్టెంబర్ 1వ తేదీ నుంచే అమల్లోకి వచ్చినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్ అధికారిక ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ నూతన విధానం రాబోయే మూడేళ్ల పాటు, అంటే 2028 వరకు అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. కాగా, ఈ కొత్త విధానంలో భాగంగా రాష్ట్రంలోని మద్యం దుకాణాల్లో 10 శాతాన్ని కల్లు గీత కులాలకు చెందిన వారికి కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.



# రూ.2 కోట్ల వ్యయంతో 136 పాఠశాలలకు నాణ్యమైన భోజనం

- డిసెంబర్ నాటికి జిల్లాలో 33 కిచెన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి
- పనితీరును బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి
- విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న లోకేశ్

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సరికొత్త శకం మొదలైంది. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని సీకే దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పూర్తి సౌరశక్తితో పనిచేసే ‘సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్’ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక వంటశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సీకే దిన్నెతో పాటు కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, కడపలో ఒకటి... మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ‘డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం’ కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన 13 వాహనాల ద్వారా ఆహారాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ వాహనాలను, వంట కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్వో ప్లాంట్‌ను కూడా మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, ఆర్వో నీటిని మాత్రమే ఉపయోగిస్తూ ఇక్కడ వంట చేస్తారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి, శుచితో కూడిన భోజనాన్ని నిర్దేశిత సమయానికి అందిస్తామని సిబ్బంది మంత్రికి వివరించారు.



**- రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం: మంత్రి లోకేశ్**

ఈ కార్యక్రమం పనితీరును సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసే ఆలోచన ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. “సీకే దిన్నె స్మార్ట్ కిచెన్ ఒక పైలట్ ప్రాజెక్ట్. దీని పనితీరును నిశితంగా పరిశీలిస్తాం. తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన మార్పులు చేసి మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేసి, 1,24,689 మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే మా లక్ష్యం” అని తెలిపారు. అనంతరం స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, వంటకు ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యతను, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమిని ఏర్పాటు చేయడంలో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఎంపీ కేక్ కట్ చేసి పవన్ కి బర్త్డే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు వైసీపీ అరాచక పాలనను గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకున్న పవన్, వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలకుండా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలను కూటమిగా ఏర్పాటు చేయడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. రాష్ట్రంలో కూటమిలో ని మూడు పార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి మెలసిగా ఉండి ఆ కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఇక జిల్లాలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి సమస్యలున్న తన దగ్గరికి వస్తే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్, నాయకుడు సంధ్య విక్రమ్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారినికి ఉద్యమించాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్ నందు మూడవ నగర మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పైన చేసిన తీర్మానాలను సీఐటీయూ న్యూ సిటీ కమిటీ ఆఫీస్ బేరర్స్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన నగర కార్యదర్శి ఆర్ నరసింహులు, నగర అధ్యక్షులు వై నగేష్, కోశాధికారి సిహెచ్ సాయిబాబా, ఆఫీస్ బేరర్స్ టి రాముడు, కే సుధాకరప్ప, జి ఏసు, కే ప్రభాకర్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ న్యూ సిటీ నగర కార్యదర్శి ఆర్ నరసింహులు మాట్లాడుతూ అసంఘటిత రంగాలైన ఆటో కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. చలానా ఫీజులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ఆటో డ్రైవర్ల కుటుంబాలు వీధిన పడేటట్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్నటువంటి ఆటో కార్మికులకు మరో కష్టంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఉచిత బస్సు పథకాన్నిఅమలు చేయడంతోపాటు ఆటో కార్మికులకు ప్రతినెలా రూ. 12 వేల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ తీర్మానం చేసిందన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు ఉన్నటువంటి సంక్షేమ బోర్డును వైసీపీ ప్రభుత్వము నిలుపుదల చేసిందని, పునర్ ప్రారంభిస్తామని చెప్పిన హామీ ఇచ్చిన కూటమి నేతలు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించి పెండింగ్లో ఉన్న క్లైములకు వెంటనే నిధులు విడుదలచేసి కార్మికులనుఆదుకోవాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడ రాష్ట్ర లేబర్ కమిషన్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆ దిశగా సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐకమత్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**– ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ వెంకటేశ్వర్లు**

మనగళం, కర్నూలు సిటీ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ వెంకటేశ్వర్లు హెడ్ నర్సులకు సూచించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం హెడ్ నర్సులతో నిర్వహించి సమీక్షా సమావేశంలో ఆయన సూచనలు చేశారు. రోగులకు వైద్య సేవలు అందజేయడంలో హెడ్ నర్సుల పాత్ర కీలకమన్నారు. ప్రతి రోగికి సమయానుకూలమైన సేవలు అందించే విధంగా హెడ్ నర్సులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్యం, శుభ్రత పై ఆసుపత్రి సిబ్బంది దృష్టి సారించాలన్నారు. ప్రతి పేషెంట్తో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారి సమస్యలను గుర్తించి వైద్యం అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలోడిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, ఇంచార్జ్ సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా.పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి బాయి తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

**– ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు**



మనగళం, కర్నూలు సిటీ : డాక్టర్లు, వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు సూచించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల క్యాజువాలిటీని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల గురించి ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. మర్యాదపూర్వక వైఖరితో పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పేషెంట్లకు తక్షణ సేవలు అందించడంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ వైద్యులు, క్యాజువల్టి మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. సమావేశంలో ఎమర్జెన్సీ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ డా.శారద, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు... సీఎం చంద్రబాబు

**– విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ**



మనగళం, కర్నూలు సిటీ : తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు, తెలుగునేల గర్వించే నేత సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ముప్పై ఏళ్లు అయిన సందర్భంగా ఆయన సేవలను ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే నేత చంద్రబాబు అని, రాష్ట్రాన్ని సమగ్రంగా తీర్చిదిద్దాలన్న దూరదృష్టి భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని కొనియాడారు. మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎంగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయన్నారు. ప్రజల వద్దకు పాలన, జన్మభూమి కార్యక్రమం,ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, బాలికా విద్యకు ప్రాధాన్యం, మహిళలకు దీపం పథకం, కులవృత్తులకు గౌరవం, బీసీలకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు, బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు,మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు, విద్యుత్ రంగ సంస్కరణల అమలు,ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయ, టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు, నేషనల్ హైవేస్ కు అంకురార్పణ, గ్రామగ్రామాన రోడ్లు, ఐటీ కి ప్రాధాన్యత, హైటెక్ సిటీ నిర్మాణం,పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్ లు, విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు, విద్యా రంగంలో మార్పులు తీసుకొచ్చారని వివరించారు. 1.80 లక్షల టీచర్ల నియామకం, నాలెడ్జ ఎకానమీకి నాంది, స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం, దేవాలయాల పరిరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం, డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం, స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం, అన్నా క్యాంటీన్ లు, రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, రైతులకు సబ్సిడీలు, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం,న దుల అనుసంధానంలో విజయం, అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు, రియల్ టైం గవర్నెన్స్, పారదర్శక పాలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం, పేదరిక నిర్మూలన- పీ 4 వంటి పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. తన అనుభవంతో ఆంధ్రప్రదేశ్ ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తారని, దేశంలోనే అగ్రగామిగా నిలుపుతారని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



మనగళం, కర్నూలు సిటీ : గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్ అన్నారు. మంగళవారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా ఎస్పీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు జిల్లా ఎస్పీని సత్కరించారు . ఈ సన్మాన కార్యక్రమంలో పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు.. మలపల మంజునాథ్ యాదవ్, రామకృష్ణ, వెంకట సుబ్బయ్య, సాయికుమార్ నాయుడు, కాపు హరినాథ్ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి, అవినాష్ శెట్టి, హరి కృష్ణ, మల్లికార్జున, గంగాధర్, ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





మనగళం, కర్నూలు : కర్నూలు నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ను ఆదేశించారు. మంగళవారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, విజ్ఞాన మందిర్, బంగారు పేట, మున్సిపల్ కార్యాలయం, సుంకేసుల రోడ్, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణం, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సి క్యాంప్ నుండి విజ్ఞాన మందిర్ వరకు, విజ్ఞాన మందిర్ నుండి బి క్యాంప్ ఆటో స్టాండ్ వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను పరిశీలించారు. అదేవిధంగా బంగారు పేట జంక్షన్ నుండి ఆర్ ఎస్ రోడ్ వరకు చేపడుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, మదర్ థెరిసా సర్కిల్ నుండి ఘంటసాల సర్కిల్ వరకు జరుగుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, సెయింట్ జోసెఫ్ కాలేజ్ నుంచి హిందూ స్మశాన వాటిక వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు సంబంధించి నిధులు మంజూరు చేసి ఇప్పటికి 6 నెలలు పూర్తి అయిందని, ఇప్పటికీ కూడా పనులు పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. 2025- 26 సంవత్సరానికి సంబంధించి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద నిధులు విడుదల కానున్నాయని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం మునగాలపాడు సర్కిల్ వద్ద , సంతోష్ నగర్ సర్వీస్ రోడ్ వద్ద ఉన్న పాట్ హోల్ ల ను పూడ్చి, రోడ్ల మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. అనంతరం వినాయక ఘాట్ వద్ద జరుగుతున్న నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఎస్ఈ శేష సాయి, మున్సిపల్ ఇంజనీర్ లు, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక వినాయక మండపం వద్ద అన్నదానం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద కర్నూలు నగరపాలక సంస్థ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరై, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ శేషసాయి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులు ఆందోళన చెందొద్దు

- కర్నూలు మార్కెట్ యార్డ్ లో రైతుల నుండి మార్క్ ఫెడ్ 4,817 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు
- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత





మనగళం, కర్నూలు సిటీ : ఉల్లి రైతులు ఆందోళన చెందొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత భరోసా ఇచ్చారు. కర్నూలు మార్కెట్ యార్డులో రైతుల నుండి 4,817 క్వింటాళ్ల ఉల్లిని మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ రూ. 1,200 చొప్పున కొనుగోలు చేసినట్లు చెప్పారు. సోమవారం కర్నూలు మార్కెట్ యార్డ్ లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉల్లి రైతులు నష్టపోకుండా ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆగస్టు మాసంలో కురిసిన వర్షాల వల్ల నష్టపోతున్న ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,200 లు మద్దతు ధర ప్రకటించి, ఉల్లి కొనుగోలుకు తగిన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం 212 క్వింటాళ్లు, సోమవారం 1,525 క్వింటాళు ,, మంగళవారం 3,080 క్వింటాల్స్ మొత్తం 4,817 క్వింటాళ్లను ఉల్లి ని మార్క్ ఫెడ్ కొనుగోలు చేసిందని కమిషనర్ తెలిపారు. ట్రేడర్ల ద్వారా సోమవారం, మంగళవారం రెండు రోజుల్లో కేవలం 233 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు జరిగిందని కమిషనర్ తెలిపారు. ఏ ఒక్క ఉల్లి రైతు కూడా నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు చేస్తుందని, ఈ ప్రక్రియ సెప్టెంబర్ మాసంలో కూడా కొనసాగించడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. కావున రైతులు తొందర పడి పంటను కోయవద్దని, కోతకు వచ్చేవరకు తమ పొలంలో ఉంచి గడ్డ మంచి సైజుకు వచ్చిన తరువాత కోత మొదలు పెట్టాలని, ఉల్లిని బాగా ఆరబెట్టుకుని మార్కెట్ కి తీసుకురావాలని కమిషనర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం

- అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా
- 6 మంది హెూంగార్డు కుటుంబాలకు కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులు అందజేత



మనగళం, కర్నూలు క్రైం : పోలీసుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా గారు తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పదవి వీరమణ, సాధారణ, అనారోగ్యం, ప్రమాదంలో మృతి చెందిన పోలీసు కుటుంబాలతో పోలీసు వెల్ఫేర్ డే కార్యక్రమం నిర్వహించారు. ఆరుగురు హెూంగార్డు కుటుంబాలకు ఒక్కొక్కరి రూ. 2 లక్షలు చొప్పున కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలి బెనిఫిట్స్, జీపీఎఫ్, లీవ్ నగదు, జీఐఎస్, పెండింగ్ బిల్స్, ఏపీజీఎన్ఐ, బీమా, భద్రత, పెన్షన్ తదితర బెనిఫిట్స్ పొందని వారు అడిషనల్ ఎస్పీ దృష్టి కి తీసుకెళ్లారు. రావలసిన బెనిఫిట్స్ గురించి, పెండింగ్ కు కారణాలను డీపీఓ స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసి పోలీసు కుటుంబాలకు రావలసిన బెనిఫిట్స్ అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , డీఎస్పీలు భాస్కర్ రావు, ప్రసాద్ , ఏ ఓ విజయలక్ష్మి , ఆర్ ఐలు జావేద్, నారాయణ, డీపీఓ సిబ్బంది, పోలీసు సంఘం అధ్యక్షులు నాగరాజు, ఏపీ హెూంగార్డు వెల్ఫేర్ అసోషియేషన్ కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ సాయికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఉమా మహేశ్వరరావు, పదవీ విరమణ చెందిన, మృతి చెందిన బాధిత పోలీసు , హెూంగార్డు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# కోడుమూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని కోడుమూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం పత్తి పంట పొలంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు ఆర్ఎస్కే సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంటలో పత్తి కాయల నుంచి పత్తిని తీసేటప్పుడు గ్రేడింగ్ చేసుకోవాలి తద్వారా మంచి పత్తికి మంచి మార్కెట్ ధర లభించును అని రైతులకు ఈ సందర్భంగా రైతులకు సూచనలు అందించారు అలాగే ప్రతి పంటలో ప్రస్తుతము రసాయనక ఎరువుల అవసరం లేదు. ప్రతిలో పైపాటుగా 19.19.19 కానీ లేదా మైక్రో న్యూట్రిన్స్ ను స్ప్రే చేసుకోవలసినదిగా రైతులకు తెలియజేశారు ప్రతి పంటలో అంతర్ సేద్యం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు ప్రతి పంటలు దోమ గాని పచ్చ పురుగు కానీ గమనించినట్లయితే %వఎఱఱఖ-ఎశ్రీశీజూతీఱః% లీటర్ నీటికి 0.4 %ఎశ్రీ% మరియు ఇమామెట్టిన్ బెంజోయేట్ 0.5 %స్త్రతీఖఎం% లీటర్ నీటికి కలిపే స్ప్రే చేయాలని ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు మండలంలోని ప్రతి రైతు కూడా రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పంట నమోదును చేపించుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు స్థానిక రైతులు కూడా పాల్గొన్నారు

# హెచ్ఐవీ, డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలి




మనగళం, కర్నూలు సిటీ : హెచ్ఐవీ, డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ఆ దిశగా జిల్లా స్థాయి మారథాన్ - 5 కి. మీ పరుగు పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ తెలిపారు. ఈ మేరకు అధికారులు మంగళవారం కరపత్రాలు విడుదల చేశారు. ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సర్వోన్నత అధికారి రంజీత్ బాషా అనుమతితో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ - ఎయిడ్స్ నియంత్రణ, నివారణా విభాగం, జిల్లా క్రీడా శాఖల సమాయుక్త ఆధ్వర్యంలో ఈ పరుగు పోటీలు ఈ నెల 6వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు కోల్స్ కళాశాల నుండి పార్కు రోడ్, రాజ్ విహార్ , కర్నూలు వైద్యా కళాశాల , సీ క్యాంప్ మీదుగా నంద్యాల చేక్ పోస్టు వరకు సాగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనడానికి కర్నూలు జిల్లా నివాసులై ఉండాలన్నారు. 17 నుండి 25 సం. వయసు గల విద్యార్థిని, విద్యార్థులు, యువతీయువకులు, పురుషులు, మహిళలు, ట్రాన్సజండర్లు అర్హులని చెప్పారు. గతంలో జిల్లా స్థాయి మారథాన్ - 5 కి. మీ పరుగు పోటీలలో పాల్గొని బహుమతి పొందిన వారికి ప్రవేశము లేదని చెప్పారు. జిల్లా క్రిడా శాఖా అధికారి భూపతి రావు, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్ మాట్లాడుతూ యువత అవగాహన రాహిత్యం, సామాజిక మద్యమాల ప్రభావం మూలంగా తప్పుడు దారిలో వేల్తున్నారని, హెచ్ఐవీ, డ్రగ్స్ పట్ల అవగాహన కలిగించేందుకు ఉద్దేశించిన యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి మారథాన్ - 5 కి. మీ పరుగు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వారికీ పురుషులు విభాగములో మోదటి బహుమతిగా రూ. 10,000, రెండవ బహుమతిగా రూ. 7,000, మహిళా విభాగములో మొదటి బహుమతిగా రూ. 10,000- రెండవ బహుమతిగా రూ. 7,000, ట్రాన్సజండర్లు విభాగములో మోదటి బహుమతిగా రూ. 10,000, రెండవ బహుమతిగా రూ. 7,000 చొప్పున అందజేస్తామని వివరించారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు, యువతీ,యువకులు, స్పోర్ట్స్ విభాగము వ్యక్తులు, మహిళలు పాల్గొనాలని సూచించారు. పోటీల్లో గేలిచినా వారికి రాష్ట్రా స్థాయి పోటీలో పాల్గోనే అవకాశము ఉంటుందని, వారికీ రవాణా ఖర్చులు అందజేస్తామని తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎస్ఈ



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను మంగళవారం కర్నూలు జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ గా నియమింపబడిన మనోహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు ప్రస్తుత ఈ నాగేశ్వర రావుతో కలిసి మనోహర్ ఓ మొక్కను అందజేశారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



మనగళం, కర్నూలు సిటీ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని కర్నూలు జిల్లాలో మంగళవారం వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామంలో వైసీపీ మాజీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమానికి వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్ చిత్ర పటానికి వైసీపీ నాయకులతో కలిసి కాటసాని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాటసాని వైఎస్సార్ సేవలను గుర్తు చేశారు. ఇవాళ పేదవాళ్ళు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం చేయించుకుంటున్నారంటే దానికి కారణం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పారు. నేడు రైతన్నల పంట పొలాలకు సాగునీరు అందుతుందంటే... ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని గుర్తు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కాటసాని ప్రారంభించారు. కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి, కొంగనపాడు కేశవరెడ్డి, పర్ల అశోక్ రెడ్డి, సల్కాపురం మద్దిలేటి, చిన్న మద్దిలేటి, చెట్ల మల్లాపురం భూపాల్ రెడ్డి, ఉలిందకొండ రమణ, నాగేష్, మార్కాపురం మద్దిలెటి, గ్రామ నాయకులు రైస్ మిల్లు బందే నవాజ్, చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, కాంతారెడ్డి, ఎద్దుల మహేశ్వరరెడ్డి, కురువ మహేష్, వెంకటాద్రి, రాజేష్, మహమ్మద్ రఫీ, ఫక్రుద్దీన్, సలీం, హలీం బాషా, నారాయణ, సుధాకర్ రెడ్డి, చాంద్, గౌస్ పీరా,అమీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యాలయంలో: జన హృదయ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ యం.ఎల్.సి. యం.సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి స్వచ్ఛమైన పాలన సాగించారని, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంపు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు అందజేశారన్నారు.

# వాలీబాల్ శిక్షకునికి సన్మానం




మనగళం, కర్నూలు సిటీ : ఇటీవల ఇండోనేషియా లోని సెంతల్ నగరం లో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి వాలీబాల్ శిక్షణ కు కర్నూల్ డిఎస్ఎస్ స్టేడియం కు చెందిన వాలీబాల్ శిక్షకుడు రాజేష్ ఎంపికయ్యారు. ఆగస్టు నెల 23 నుంచి 27 వరకు జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ శిక్షణలో ఈయన శిక్షణ తీసుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా కర్నూల్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధులు రాజేష్ ను అభినందించారు. కర్నూల్ స్టేడియంలో రాజేష్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ సెట్కూరూ సీఈవో పీవీ రమణ, జిల్లా క్రీడల ఇంచార్జ్ అధికారి భూపతిరావు, శిక్షకులు మహేశ్వరావు, యూసుఫ్, డి ఎస్ ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుధవారం
03 - 09 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

సాగు ఎంత పెరిగినా..
రైతు జీవితం బాగుపడదా?

వ్యవసాయ రంగంలో వరుస సంస్కరణలు, రైతు కేంద్రిత చర్యలతో ఈ రంగం స్థిరంగా ఎదుగుదల సాధిస్తూ వరి, గోధుమ, మొక్కజొన్న, వేరు సెనగ, సోయాబీన్ వంటి పంటల్లో రికార్డు ఉత్పత్తిని సాధించింది.వ్యవసాయ మాంద్యం, ఆహార కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న స్వాతంత్ర్యానంతర భారతావని హరిత విప్లవ ప్రభావంతో ఆహార భద్రత సాధించ గలిగింది. అలాగే ఉద్యాన పంటల ఉత్పత్తి, పశు సంవర్ధన, క్షీర విప్లవం, నీలి విప్లవం వలన భారతదేశం గణనీయ అభివృద్ధి సాధించింది. ప్రపంచ పాల ఉత్పత్తిలో 25 శాతం భాగస్వామ్యంతో అగ్ర స్థానంలో, ఆక్వాకల్చర్‌లో మూడవ స్థానంలో భారత్ కొనసాగుతోంది. 2025లో ప్రపంచంలో రెండవ పెద్ద మత్స్య ఎగుమతి దారుగా మారింది. అయితే సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ నివేదిక ప్రకారం వ్యవసాయం గిట్టుబాటు కాక 76 శాతం మంది రైతులు సాగును వదలి ఇతర ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలలోకి మళ్లాలని భావిస్తున్నారు. ఇందుకు గల కారణాలు.. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు, చీడ పీడల వలన దిగుబడులు తగ్గడం, నానాటికీ ఎగబాకుతున్న సాగు ఖర్చులు, పండించిన పంటకు మద్దతు ధర దక్కని పరిస్థితి, భరోసా కల్పించని ప్రభుత్వ విధానాలు, వెంటాడుతున్న రుణ భారం లాంటి కారణాలు దశాబ్దాల తరబడి వేధిస్తుండటంతో రైతాంగం నష్టాల సాగు కొనసాగించలేక కాడి పడేస్తున్నారు. గడచిన మూడు దశాబ్దాలుగా దేశీయంగా సాగు భూముల నికర విస్తీర్ణం 14 కోట్ల హెక్టార్ల దగ్గరే నిలిచిపోయింది. ఇది మరింత తగ్గే అవకాశం ఉంది. ఎన్ఎస్ఎస్ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా యాభై శాతం రైతులపై సగటున రూ.74 వేల రుణభారం ఉంది. ఆరుగాలం శ్రమిస్తున్నా ఫలితం లేక, అప్పులు తీర్చే దారి కానక గత పదేళ్లలో లక్ష మందికి పైగా అన్నదాతలు బలవన్మరణం పాలయ్యారు. క్షీణిస్తున్న రైతుల ఆదాయాలు, పెరుగుతున్న గ్రామీణ రుణభారం భారతీయ వ్యవసాయాన్ని వెనక్కి లాగుతున్నాయి. భారత్ సంపన్న రాజ్యంగా ఆవిర్భవించాలన్న భారతావని స్వప్నం నిజం కావాలంటే ముందుగా సుమారు 46 శాతం దేశ జనాభాకు ఉపాధి కల్పిస్తున్న సాగు రంగం లాభసాటి కావాలి. సేద్యం లాభదాయకం అవుతున్న కొద్దీ యావద్దేశం ఆర్థికంగా పురోగమిస్తుంది. ఆర్థిక సర్వే ప్రకారం భారత జీవీఏ (స్థూల విలువ జోడింపు)లో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా 2011-12 నుంచి 2023-24 మధ్య 225 శాతానికి పెరిగింది. గత ఐదేళ్లుగా దేశ వ్యవసాయాభివృద్ధి సగటు రేటు 3.5 శాతం. ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. కానీ రైతుకు ఒరిగింది మాత్రం శూన్యం. భూమి విలువతో పాటు అన్ని రకాల ఖర్చులు లెక్కించి, ఆ మొత్తానికి 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర ఇవ్వాలన్న స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా కేవలం కొన్ని పంటలకు మాత్రమే హేతుబద్ధత లేని ఎంఎస్‌పి ప్రకటించి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయి. ద్రవ్యోల్బణానికి తగినట్లు రైతుల ఆదాయాలు పెరగలేదని వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ తెలిపింది. ఉపాధి కల్పన, గ్రామీణ జీవనోపాధిలో సాగురంగం కీలకంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం అత్యంత ఆవశ్యకం. వివిధ వ్యవసాయ ఉత్పత్తుల్లో భారతదేశం అగ్రస్థానంలో ఉన్నప్పటికీ హెక్టారుకు వచ్చే సగటు ఉత్పత్తి, ఉత్పాదకతలో మాత్రం అట్టడుగున ఉంది. జన్యు మార్పిడి పంటలు, ఏఐ సాయంతో ఈ పరిస్థితి అధిగమించి అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా సగటు ఉత్పాదకతను సాధించవచ్చు. వ్యవ సాయంలో తాజా ఆవిష్కరణలు, నూతన వ్యవసాయ విధానాలు, ఫలప్రదమైన నూతన వంగడాల అభివృద్ధి వలన ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం పెరుగుతోంది. అలాగే సాగులో ఖర్చులను, ప్రతికూలతలను తగ్గించడంలో, వనరుల సమర్థ నిర్వహణలో అవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), డేటా విశ్లేషణ ఇప్పుడు వ్యవసాయ రంగాన్ని కూడా విప్లవాత్మకంగా మార్చుతున్నాయి. మహారాష్ట్రలోని బారామతి రైతులు మైక్రోసాఫ్ట్ కంపెనీతో జతకట్టి ఏఐ సాయంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన చెరకు సాగు రైతు లోకానికి మార్గదర్శకంగా మారింది. దీని వలన పెట్టుబడి ఖర్చు సగానికి సగం తగ్గిపోగా దిగుబడి 30 శాతం పెరిగింది. అందుకే సాగు రంగంలో సుమారు 90 శాతం ఉన్న చిన్న కమతాలను డిజిటల్ సేద్యంలోకి తీసుకురావాలి. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని ప్రధాన వృద్ధి చోదకాలలో మొదటిదిగా పేర్కొని ప్రత్యేక కేటాయింపులు చేశారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం ద్వారా దేశంలో వ్యవసాయంలో వెనుకబడిన వంద జిల్లాలలో సేద్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా 1.7 కోట్ల రైతులకు సహాయపడాలని, వీటి పరిధిలోకి రాని వర్షధార సేద్య ప్రాంతాలకు సాగునీటి సరఫరా, ఆధునిక సాంకేతికతలను అందించడం ద్వారా పంట దిగుమతులను పెంచాలని ప్రభుత్వం లక్ష్యిస్తోంది. దేశీయంగా డెబ్బై రకాలకు పైగా పంటల సాగుకు వీలున్నప్పటికీ 85శాతం భూముల్లో ఇరవై రకాలనే పండిస్తున్నారు. ప్రభుత్వం సాగు పరిశోధనలపై వెచ్చించే ప్రతి రూపాయికి రూ.13.85 ప్రతిఫలం వస్తుందని అనేక అధ్యయనాలు చాటాయి. అయినప్పటికీ ఈ రంగంపై ప్రభుత్వ ఖర్చు తక్కువే. ఏటా రూ.5 లక్షల కోట్ల చొప్పున రానున్న ఐదేళ్లు నిధులు కేటాయిస్తే గాని నిజమైన అభివృద్ధి సాకారమై గ్రామీణుల జీవితాలు మెరుగుప డవన్న ఆర్థిక వేత్తల సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు, నాణ్యమైన పరిశోధనలు, రైతు మద్దతు, పర్యావరణానికి అనుకూలమైన విధానాలతోనే భారతదేశం సమ్మిళిత అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలదు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి





మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారు అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలి లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, వైఎస్ఆర్సిపి విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, వైసిపి ఐటి విభాగపు నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షురాలు విజయలక్ష్మి లు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారు వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి వైసిపి సీనియర్ నేత స్వర్గీయ ప్రతాపరెడ్డి ఇంటి నుండి ర్యాలీగా వెళ్లి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికై అహర్నిశలు శ్రమించిన నేత అని గుర్తుచేశారు. 2008-2009 మధ్య కాలంలో ఫీజురీయింబర్స్మెంట్ మొదలు పెట్టి ఆ పథకం ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చేరువ చేసిన విద్యావేత్త అని,ఏప్రిల్ 1,2007 న ఆరోగ్య శ్రీ,పథకం ప్రారంభించి ఈ పథకం ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించిన డాక్టర్ అని,

108 ను 2005 ఆగస్టు 15 న వైఎస్సార్ ప్రారంభించారని, దీని ద్వారా ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా, అనుకోకుండా అశ్వస్థకు గురిఅయినా, గర్భిణీ స్త్రీలకు ఉపయోగకరం అని భావించి ఆ పథకానికి రూపకల్పన చేసిన ప్రాణదాత అని రైతన్నల కోసం జలయజ్ఞం ద్వారా 86 ప్రాజెక్టు లకు రూపకల్పన చేసి తన హయాంలోనే 26 ప్రాజెక్టు లను జాతికి అంకితం చేసి నీటిపారుదల చేయించిన రైతు బిడ్డ వైఎస్ రాజశేఖరరెడ్డి అని అంతేకాక రైతులకు ఉచిత విధ్యుత్ అందించిన రైతు బాంధవుడు అని

ఇది కాకుండా ఐటీ విభాగం లో కూడా అనేక సంస్థలను రప్పించి,విస్తరించిన ఘనత వైఎస్సార్ కే చెందుతుందని ఆమె అన్నారు.గ్రామిణ ప్రాంతాలకు ఇంటర్నెట్ వస్తుంది అంటే దాని వెనుక వైఎస్సార్ కృషి ఉందని, రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ ప్రాజెక్టు ద్వారా ఈ గవర్నన్స్ సేవలు అందించిన మేధావి అన్నారు. ఇలాంటి మహానేత కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ పేదల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. అయితే నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఏ ఒకటి సక్రమంగా అమలు చేయలేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి, వైసీపీ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, జడ్పిటిసి పులికొండ నాయక్, నారాయణ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారుడు హనుమంతు, వైస్ ఎంపీపీలు మల్లికార్జున్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ బాషా, వైసిపి నాయకులు రామకొండ చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల దొడ్డి, మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎద్దుల దొడ్డి విజయ రెడ్డి, రంగనాథ్ రెడ్డి బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి, శభాష్ పురం రాఘవరెడ్డి, మధు యాదవ్, పగిడిరాయి బోడికొండ హనుమంతు, తుగ్గలి దేవరాజు, పురుషోత్తం, ముక్కెళ్ల గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ స్వామి, ఆనందు, బుల్లేని లక్ష్మణ్ స్వామి, గుడంపాటి రామనాయుడు, ననసారాళ్ళ డాక్టర్ రంగారెడ్డి, రమణారెడ్డి, ప్రతాపరెడ్డి,రాతన సురేష్, రాంపురం కొట్టాల సయ్యద్ హుస్సేన్ భాష, రామలింగాయపల్లె తిమ్మారెడ్డి, నాగిరెడ్డి, హనుమంతు రెడ్డి, వడ్డే వెంకటరాముడు, గిరిగేట్ల పని భూషణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రఘురాం రెడ్డి, అమీనాబాద్ ఏంభాయ్ రామాంజనేయులు, భీమా నాయక్, ఉప్పర్లపల్లి రామాంజనేయులు, చెన్నంపల్లి జనార్దన్ రెడ్డి, రంజాన్, పులికొండ చౌదరి, సుంకన్న, సవాసి, రాంపురం గంగాధర్, గోవిందరాజులు లింగనేని దొడ్డి గిడ్డయ్య, రామంజి, మధు, లక్ష్మణ్ స్వామి, బద్రి, బొందిమడుగుల, రామకృష్ణ, గంధం సుధాకర్,లాలు భాష, జొన్నగిరి విజయ్ రెడ్డి, దివాకర్ సుధాకర్, కోతి కొండ ఈశ్వర్ రెడ్డి, చిరంజీవి, ఎర్రగుడి నారాయణ, గుండాల తండా రామాంజనేయ నాయక్, మామిలకుంట సత్తప్ప, సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం.. డాక్టర్ అభినయ్



మన గళం అవుకు : మన నివాస పరిసర ప్రాంతాల శుభ్రతతోనే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని అవుకు సామాజిక ఆరోగ్య కేంద్ర%శీ% డాక్టర్ అభినయ్ మంగళవారం అన్నారు. స్థానిక వైద్యశాల నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి, చేతులు పలుసార్లు శుభపరుచుకుంటూ ఉండాలని అన్నారు. వీలైనంతవరకు బయట ఆహారంను దూరంగా ఉంచడం మంచిదని అన్నారు. పాత పడిన టైర్లు, డ్రమ్ములలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. మురికి నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే జ్వరం, దగ్గు, జలుబు తదితర రోగాలను నిర్లక్ష్యం చేయకుండా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం కు వచ్చి డాక్టర్ సలహాలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్.కళ్యాణ్ పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలలో సత్తా చాటిన అవుకు విద్యార్థి ..



మన గళం అవుకు : టొబాక్ అవేర్నెస్ ప్రోగ్రాంలో నంద్యాల జిల్లా అవుకు జిల్లా పరిషత్ మహిళల పాఠశాల విద్యార్థి వర్షిని జిల్లా లో మొదటి బహుమతి సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మల్లీశ్వరి మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన టోబాక్ అవేర్నెస్ ప్రోగ్రాం లో తమ విద్యార్థి ప్రథమ బహుమతి సాధించడం చాలా సంతోషం దగ్గర విషయమని, అందుకు సహకరించిన ఉపాధ్యాయురాలు విజయ కుమారీ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రాధిక ,నాగలక్ష్మి, పుష్పవతి ,సుధారాణి పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి




మనగళం, కర్నూలు సిటీ : డీఎస్సీ అభ్యర్థుల అనుమానాలను అధికారులు నివృత్తి చేయాలని రాష్ట్ర కోశాధికారి నగేష్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కొంతమంది అభ్యర్థులను సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కి పిలువలేదని,అయితే వారి తర్వాత స్థానంలో ఉన్న వారిని పిలిచారని ఆరోపించారు. బీసీ బీ రిజర్వేషన్లు 2630 ర్యాంకు వచ్చిన ఓ మహిళకు వెరిఫికేషన్ కంప్లీట్ చేశారని, అంతకంటే ముందు వరుసలో ఉన్న వారిని ఎందుకు పిలువలేదనే విషయం అర్థం కావడంలేదని ప్రశ్నించారు. అభ్యర్థులు డీఈఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సరైన సమాదానం లేదని ఆరోపించారు. కొన్ని టెక్నికల్ సమస్య వల్ల పొరపాట్లు జరిగాయని, పరిష్కారం చేస్తాయని చెప్పడం తప్పా వాస్తవాలు తెలుపడం లేదన్నారు.సాఫ్ట్ వేర్ సమస్యా... అధికారుల నిర్లక్ష్యమా? ఎందుకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పద్ధతి ప్రకారం జరగలేదని ప్రశ్నించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్, రిజర్వేషన్ల అమలులో డీఎస్సీ అభ్యర్థులకు ఉన్న అన్ని రకాల అనుమానాలను నివృత్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

# 108 ప్రాణదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి..చల్లా.




మన గళం అవుకు : 108 ప్రాణదాత స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మంగళవారం అన్నారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అవుకు పట్టణంలోని ఎస్సీ కాలనీ నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు . అనంతరం చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే, ప్రజలు సంక్షేమ పథకాలు తీసుకుంటున్నారు అంటే ఆ ఘనత ఒక్క వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి మాత్రమె చెందుతుంది అని అన్నారు. కార్పొరేట్ హాస్పిటల్లో అందించే వైద్యం పేదలకు ఉచితంగా అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే అని అన్నారు.

## డోన్ పట్టణంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన లాయర్ లక్ష్మణ్ ఎన్నిక





మన గళండోన్ పట్టణానికి చెందిన గువ్వలకుంట్ల లాయర్ లక్ష్మణ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం భాస్కర్ నాయుడు, లాయర్లు అరుణ్, రామలింగం, రవికుమార్, శివరామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, మిలిటరీ ప్రసాద్, మద్దయ్య గౌడ్, కురువ రవిమోహన్, ఉడుములపాడు నాగేంద్ర ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకు పూలదండ వేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.


GOVERNMENT OF ANDHRA PRADESH
REVENUE DEPARTMENT

From
Smt.Rajakumari Ganiya, I.A.S.,
Collector & District Magistrate,
Nandyal.

To
Sri.K.Lakshmanna,
Advocate,
Dhone,
Nandyal District.

REV02-STMT/355/202-C5(MS)-COLLNDL,Dt:29-08-2025

Sir,

Sub: LAW OFFICERS -NandyalDistrict-Appointment of Assistant Government Pleader for the Junior Civil Judge's Court, Dhone, Nandyal District - K.Lakshmanna, Advocate - Appointed - Orders - Communicated - Agreement - Requested - Reg

Ref: G.O.RT.No.335, Law (G) Department, Dated: 25.08.2025.

The Government of Andhra Pradesh has issued orders vide G.O.Rt.No.335, Law (G) Department, Dated: 25.08.2025 and appointed Sri K.Lakshmanna, Advocate, as Assistant Government Pleader for the Junior Civil Judge's Court, Dhone, Nandyal District for a period of three years from the date of assumption of charges of the post or till the termination of his services, whichever is earlier.

Therefore, Sri K.Lakshmanna, Advocate, Dhone is requested to take over the charge as Assistant Government Pleader for the Junior Civil Judge's Court, Dhone Nandyal District and report immediately. He is requested to report the date of joining to this office and to submit the agreement for his services in the prescribed form on non-judicial stamp and appear before the District Revenue Officer, Nandyal.

Encl: G.O.RT.No.335, Law (G) Department, Dated:25.08.2025.

Yours faithfully,
DUNGAVATH RAMU NAIK
District Revenue Officer, Nandyal,
For Collector, Nandyal.

Copy to Sri G.Seshasayana Rao ,Incharge AGP for the Junior Civil Judge's Court, Dhone, Nandyal District with an instruction to hand over the charge and all case records to Sri K.Lakshmanna, Advocate,Dhone immediately and report compliance.
Copy to the Principal District Judge, Kurnool for information.

## రోడ్డు ప్రమాద బాధితునికి 15 వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న సున్నిపెంట జనసేన నాయకులు

- శ్రీశైలంలో జనసేన నాయకుల ఔదార్యం
- కష్టంలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా



మనగలం : సున్నిపెంట, శ్రీశైలం అభిమానం అంటే వేడుకలు చేయడమే కాదు. తోటి వారు కష్టాల్లో ఉంటే అండగా నిలబడటం మరింత ఆత్మ సంతృప్తి ఇస్తుందని నిరూపించాడు. శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామ జనసేన నాయకులు బాలకృష్ణ వడ్డేటి తన అభిమాన నేత జన్మదినం సందర్భంగా మానవత్వం చాటుకున్నారు. మంగళవారం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని అనుకున్నారు. అందుకు సంబంధించిన వేడుకలకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే ఇటీవల వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సున్నిపెంట యువకులు గణేష్ విగ్రహం కోసం హైదరాబాద్ వెళ్లగా మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సున్నిపెంటకు చెందిన శివ తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్ర గాయాలతో కోలుకోలేక తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పి.శివ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న జనసేన నేత బాలకృష్ణ వడ్డేటి పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలకు ఖర్చు చేయాలనుకున్న రూ. 15 వేల నగదును శివ వైద్య ఖర్చులకు ఉపయోగపడతాయని భావించి శివ కుటుంబ సభ్యులకు అందించి మానవత్వం చాటుకున్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ.




మన గళం బనగానపల్లె : జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు మధు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బనగానపల్లె జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే కాకుండా రాజకీయాలలో కూడా హీరోగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో ముందుకు వెళ్తున్నారని విద్యార్థులు కూడా ఒక లక్ష్యం ఏర్పరుచుకొని బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్ళాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు మరియు పెన్నులు పంపించేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పృథ్వి, హాజీవలి ,మధు, సురేష్ ,హొూసన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపాడు పాఠశాలలో పోషకాహార వారోత్సవాలు




మనగళం, కల్లూరు : కర్నూల్ మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపాడు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ పౌషకాహార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత హెడ్మాస్టర్ హరిత వహించగా ముఖ్య అతిథిగా కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు పోషకాహారం బాగా తీసుకోవాలని సూచించారు. ఐరన్ డెఫిషియన్సీ రాకుండా చూసుకోవాలని, అందుకే ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు ఒక అవసరమైన పోషకాహారం అందిస్తోందన్నారు. అదేవిధంగా రక్తహీనత రాకుండా ఇరన్ మాత్రలు అందిస్తోందని, డి వార్మింగ్ కూడా నిర్వహిస్తుందని తెలిపారు. మెడికల్ ఇంటర్న్లు మెన్సువల్ హైజీన్ గురించి విద్యార్థినులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రవీణ, డా . వెంకటేశ్వర్లు, లెక్చరర్ సురేష్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ సాయిరాం, మాధవ రాజు, సుభాషిణి, పీజీలు, హౌస్ సర్జన్లు పాల్గొన్నారు.

## శ్రీశైలం మండలంలో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు






మనగళం శ్రీశైలం : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం అయిన కొణిదల పవన్ కళ్యాణ్ గారికి వారి జన్మదినం పురస్కరించుకొని జనసైనికులు మరియు జనసేన అభిమానులు పలు విశేషంగా పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజుని పలు రకాలుగా జరుపుకున్నారు శ్రీశైలం మండల అధ్యక్షుడు అయినటువంటి దేవిశెట్టి నాగ సాయిరాం ఆధ్వర్యంలో జనసైనికులు అంతా కలిసి పవన్ కళ్యాణ్ గారి పేరు మీదట 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు పలు మూల ప్రాంతాలకు వెళ్లి వీరు అన్నదానం చేయడం జరిగినది అనంతరం కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. జన సైనికులు అంతా కలసి పవన్ కళ్యాణ్ గారి పైన తమ ప్రేమని తెలియజేయడం జరిగినది.

## కోడుమూరులో ఘనంగా జరిగిన వైఎస్ఆర్ 16వ వర్థంతి



మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గారు కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్ ఆదేశాలకు మేరకు మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు గారి ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను నిర్వహించుకున్నాం. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు జెడ్పిటిసి బి.రఘునాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహానేత అని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఆయన పాలనతో చెరగని ముద్ర వేశారని వైయస్సార్ పాలనలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించి స్వర్ణయుగ పాలన చూశారని ఆయనను ఎప్పటికీ ఈ తెలుగు నేల మరువదని కొనియాడారు ఫీజు రీయింబర్స్మెంట్, 108, 104, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్తు, రైతు భరోసా వంటి పథకాలతో ప్రజల్లో చెరగని ముద్రవేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కురువమాధులు మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ వైసీపీ నాయకులు మల్లారెడ్డి, రవి కుమార్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు దానకర్ణ, నాయకులు శీను, లింగమయ్య, లింగమూర్తి, డిష్ రవి, విష్ణు మాజీ ఎంపిటిసి రాఘవేంద్ర, రాంపురం పరమేష్ జగదీష్, వీరన్న, ప్రసాద్ రెడ్డి వెంకట్రావు,, నాగప్ప, సూరి, దొర, మహేంద్ర, సురేష్, శ్యామ్, ఆనంద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి :-సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్కీ శ్రీకాం




.మన గళండోన్ ఉమ్మడి జిల్లాలోనే అతి పెద్ద మండలంగా ఉన్న ప్యాపిలి మండలాన్ని రెండుగా విభజించి జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్కీ శ్రీకాంత్,ప్యాపిలి సీపీఎం పార్టీ నాయకులు చిన్న రహిమాన్, డోన్ మండల కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు శివరాం, భాస్కర్ రెడ్డి డిమాండ్ మంగళవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఈసమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అతి పెద్ద మండలంలో ఉన్న ప్యాపిలి మండల కేంద్రానికి గ్రామీణ ప్రాంత ప్రజలు రావాలంటే గురవుతున్నారని దూర ప్రాంతాల గ్రామీణ తండాల ప్రజలు ఏదో ఒక సమస్యతో ప్రభుత్వ కార్యాలయాలకు మండల కేంద్రానికి రావాలంటే నరక యాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అనంతపురం కర్నూలు జిల్లాల సరిహద్దులకు దగ్గరలో ఉండి విస్తీర్ణంలో పెద్ద మండలం గా ఉన్నదని వారు తెలిపారు ఎన్నికలకు ముందు ప్యాపిలి మండల కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ప్రచారంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు సౌకర్యం గా వుండే విదంగా ప్యాపిలి మండలాన్ని రెండు గా చేసి మండలంలోని ప్రజలు, రైతులు, విద్యార్థులు,మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ ని తక్షణమే అమలు పరిచే విధంగా ప్యాపిలి మండలాన్ని రెండుగా విభజించి జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కాటసాని దంపతులను కలిసిన వైసీపీ నాయకురాళ్లు



మనగళం, కల్లూరు : వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులను మంగళవారం ఆ పార్టీ నాయకురాళ్లు మర్యాదపూర్వకంగా కలిశారు. కాటసాని స్వగృహంలో శాసనమండలి సభ్యురాలు, వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరదు కళ్యాణి, నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, కర్నూలు జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు శశికళ, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కాటసాని దంపతులను కలిశారు. వివిధ అంశాలపై వారు చర్చించారు.

## పేదల గుండెల్లో చెరగని స్థానం వైయస్... కాసిం



మన గళం సంజామల : దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెలలో చెరుగని స్థానం సంపాదించుకున్నాడని ఆకుమల్ల ముస్లిం మైనార్టీ నాయకులు ఉయ్యాలవాడ కాసిం భాష అన్నారు.స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆకుమల్ల ముస్లిం మైనార్టీ నాయకులు కాసిం భాషా ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పేరం వెంకటేశ్వర్ రెడ్డి, ఎద్దుల మోహన్ రెడ్డి, లావనూరు హుస్సేన్ రెడ్డి,ఉప సర్పంచ్ హాజీపీరాన్, గౌరిగారి మల్లికార్జునెడ్డి,దుబ్బ వెంకట రామిరెడ్డి,గూటిపల్లె నాగేశ్వర్ రెడ్డి,గూటిపల్లె భూపాల్ రెడ్డి, డారెడ్డి సుధాకర్ రెడ్డి,దస్తగిరి, పాణ్యం ఆదినారాయణ చాకలి పుల్లయ్య దేవదాసు చంద్ర సుందరసం పాల్గొన్నారు.

## ద్రోణాచలం సేవాసమితి ఆధ్వర్యంలో 119వ ఆత్మబంధు అంత్యక్రియ



మన గళండోన్ రైల్వేస్టేషన్ 2వ ప్లాట్ఫామ్ పై చనిపోయినట్టుగా గుర్తించిన జిఆర్పి పోలీస్ వారు తన దగ్గర ఎటువంటి ఆధార్ కార్డు గాని తనకు సంబంధించిన గుర్తింపు పేపర్లు గాని లేనందువలన తను ఒక అనాధ యాచకుడు అని గుర్తించి రైల్వే జి ఆర్పీ పోలీసులు అతని అంత్యక్రియలు చేయమని ద్రోణాచలం సేవాసమితి వారికి కోరగా చనిపోయిన వ్యక్తి ని హిందూ సాంప్రదాయ పద్ధతిలో హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి అయిన ఖర్చు మొత్తం ప్రొద్దుటూరు కు చెందిన కీర్తిశేషులు వై నారాయణ రెడ్డి గారి కుమారుడు చరణ్ తేజ రెడ్డి గారు భరించారు ఈ పుణ్య కార్యక్రమములో ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా ,గురుస్వామి,ఉదయ్ కిరణ్ మరియు రైల్వే జి ఆర్పీ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి నరసింహ గారు పాల్గొన్నారు .


## ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలి




మనగళం, నంద్యాల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలనే మా కోరిక అని జనసేన నాయకులు భవనాశి శ్రీనివాసులు( వాసు) పేర్కొన్నారు.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 54 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకలకు తెలుగుదేశం యువనాయకులు ఎన్.ఎం.డి.ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు భవనాశి నాగ మహేష్, భవనాశి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎం.ఎం.డి.ఫిరోజ్ తో పాటు వారి స్వగృహం నుంచి బైక్ ర్యాలీ ఆంజనేయస్వామి గుడి, గాంధీ చౌక్ శ్రీనివాస సెంటర్ మీదుగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, జ్యూస్ ను పంపిణీ చేశారు.ర్యాలీ పద్మావతి నగర్ ఆర్చి వరకు కొనసాగింది. అనంతరం భవనాశి స్థలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జన సేన నాయకులు, కార్య కర్తల మధ్య 54 కేజీల భారీ కేకును కట్ చేశారు. జన సేన కార్యకర్తలు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా భావనాశి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపముఖ్య మంత్రి భవిష్యత్తులో ఎన్ని పదవులు పొందాలన్నారు. ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మా కోరిక అన్నారు.జనసేన నాయకులు,కార్యకర్తలు ,మా రాజకీయ గురువు టీజీ వెంకటేష్,ఎం. ఎం.డి.ఫిరోజు కు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇంకా బలంగా తయారవ్వాలి అన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో పాటు నంద్యాల ప్రాంతం అభివృద్ధి జరగాలన్నారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం ప్రకారం విజన్ 2047 ను ముందుకుటేసుకొని వెళ్లాలన్నారు.ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ప్రతి ఏటా అభిమానులు పండుగలా చేసుకుంటారన్నారు.కూటమి ప్రభుత్వం నాయకులు అందరూ కలసికట్టుగా అభివృద్ధికి పాటుపడాలన్నారు.ప్రతి కార్యకర్తలు పేరు,పేరున ధన్యవాదాలు తెలిపారు.అనంతరం అందరికీ బోజన సదుపాయం కల్పించారు.


# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి






మన గళండోన్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి ఆధ్వర్యలో ఘణంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా బలిజ సంఘం కార్యాలయం నుంచి పట్టణంగుండా బైక్ ర్యాలి గా బయలుదేరి సాయి శ్రీ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీకి జన సైనికులు భారీ ఎత్తున హాజరయ్యారు.సాయి శ్రీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరంలో జన సైనికులు తెలుగుదేశం పార్టీ నాయకులు బీజేపీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు కూటమి నాయకులు రక్తదానం చేశారు.అలగే పాత బస్టాండ్ లో,సాయి ఫంక్షన్ హాల్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ ప్రజల తరపున కూటమి నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు తరపున నా తరపున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండేలా చూడాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమినాయకులు టి.యి.రాఘవేంద్ర గౌడ్,శీలం భాస్కర్ నాయుడు, బిజెపి సందు రమణ పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బోయ రామచంద్రుడుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 40,541.రూపాయల చెక్కును అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే



మన గళం గూడూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజవర్గం గూడూరు పట్టణంలో స్థానికంగా నివసిస్తున్న బోయ రామచంద్రుడు అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్ లో చికిత్స చేసుకున్నారు.అనంతరం ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున వారు సహాయం కోసం కోడుమూరు ఎమ్మెల్యే సంప్రదించగా %జవీ=ఖీ% పథకం కింద అప్లై చేసుకున్నారు. కావున వారికి 40,451.మంజూరు చేయించడం జరిగింది. హాస్పిటల్ లో మరల ఆరోగ్యం బాగాలేక చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని స్వయంగా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి వారికి ఈరోజు 40,541.రూపాయల చెక్కును అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి చెక్కును తీసుకున్న బాధితులు సీఎం నారా చంద్రబాబు నాయుడు మరియు డి విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

- యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు
- ఉపాధి హామీ పనుల కల్పనపై దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : గ్రామాలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వర్షాకాల పరిశుభ్రత, ఉపాధి హామీ, యూరియా లభ్యత,పి 4 పాలసీ, అన్నదాత సుఖీభవ, ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెద్ద హరివాణం, హొళగుంద మండలాల్లో 2023, 2024, 2025 వరుసగా 3 సంవత్సరాలు పాటు డయేరియా కేసులు రావడానికి గల కారణాలు ఏమిటని కలెక్టర్ ఎంపిడిఓ, ఈఓఆర్డి, మెడికల్ ఆఫీసర్ లను ప్రశ్నించారు. పారిశుధ్యం పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారా? ఓవర్ హెడ్ ట్యాంక్ లను శుభ్రం చేయిస్తున్నారా?? అని కలెక్టర్ ఎంపిడిఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లను ప్రశ్నించారు. సంబంధిత గ్రామాలకు వెళ్లి నీటి శాంపిల్ చెక్ చేసి డయేరియా కేసులు రావడానికి గల కారణాలను వెరిఫై చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. 2025 సంవత్సరంలో హుస్సేనాపురం, మంత్రాలయం లో కేసులు నమోదు అవడానికి గల కారణాలు ఏంటని కలెక్టర్ ఎంపిడిఓ, ఈఓఆర్డి, మెడికల్ ఆఫీసర్ లను ప్రశ్నించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ లను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఎంపిడిఓ, ఈఓఆర్డి లను, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లనుఆదేశించారు. యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. యూరియా కు సంబంధించి జిల్లాలో ప్రస్తుతం యూరియా 1329 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు మరియు పీఏసీఎస్ లో అందుబాటులో ఉందన్నారు. అదే విధంగా మరో 3500 మెట్రిక్ టన్నులు యూరియా కూడా వస్తుందని కలెక్టర్ తెలిపారు. అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

శనివారం పల్లెకు పోదాం : పల్లెకు పోదాం కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించనున్నామని, ఇందులో భాగంగా 80 మంది ప్రత్యేక అధికారులు ఏదో ఒక మండలానికి విచ్చేసి, 3 గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేస్తారన్నారు. మొదటగా స్కూల్లో ప్రార్థనకు హాజరై అక్కడనుండి గ్రామంలోని గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు, రేషన్ షాపులు, అంగన్వాడి కేంద్రాలు, త్రాగు నీరు, పారిశుధ్యం పనులు, వసతి గృహాలు మొదలగు ప్రదేశాలను సందర్శించి, పరిశీలిస్తారన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా కూలీలకు పనులు కల్పించడంలో ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. .ప్రస్తుతం వర్షాలు రావడం వల్ల అంతగా పనులు జరగలేదని, వర్షాలు తగ్గిన తర్వాత పనుల కల్పనపై దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, సిపిఓ భారతి, వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డ్వామా పిడి వెంకటరమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరావు, ఇండస్ట్రీస్ జి.ఎం. జవహర్ బాబు, ఎస్డిసి నాగ ప్రసన్నలక్ష్మి, ఐసిడిఎస్ పిడి విజయ, డిప్యూటీ డిఎంహెచ్ఓ భాస్కర్, మలేరియా అధికారి నూకరాజు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కలెక్టరేట్ సూపరిండెంట్ లు వెంకటేశ్వర్లు, గోవింద్ సింగ్, హెచ్ ఎన్ ఎస్ శ్రీనాథ్, పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మనగళం, కర్నూలు సిటీ : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మంగళవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రూ. 43,092 చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు.

# ఐ ఫోన్ యూజర్లకు కేంద్రం వార్నింగ్



మన గళం, ఐఫోన్, మ్యాక్ యూజర్లకు కేంద్రం వార్నింగ్ ఇచ్చింది. వినియోగదారుల డేటా దొంగలించేందుకు సెక్యూరిటిని దాటవేయగల శక్తివంతమైన స్పైవేర్‌ను సైబర్ నేరగాళ్లు ఫోన్‌లలో ప్రవేశపెడుతున్నట్లు హెచ్చరించింది. దేశంలోని, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఫోన్లకు స్పైవేర్ ముప్పు పొంచి ఉందని తెలిపింది. ఈ మేరకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం జజు=ను-×అ హెచ్చరించింది. ఏ విధంగా యూజర్లు స్పైవేర్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటారో వివరాలు వెల్లడించింది. స్పైవేర్ దాడులను ఆపడం కూడా కష్టమని పేర్కొంది. యూజర్లకు యూఆర్ఎల్ లింక్స్ పంపి సమాచారాన్ని దొంగలిస్తారని హెచ్చరించింది. మాల్వేర్ మాదిరికాకుండా స్పైవేర్‌లకు లింక్ పై క్లిక్చేయడం లేదా వాటిని ఫోన్‌లోకి అనుమతించడం ద్వారా ఫోన్ హ్యాక్ అవుతుందని తెలిపింది. పెగాసస్ లాంటి స్పైవేర్ సైబర్ ఎటాక్స్‌కు అడ్డాగా మారాయన్నారు. ప్రతి రోజు బిలియన్స్ మంది ఉపయోగించే వాట్సాప్ లాంటి ప్లాట్ ఫామ్స్ ద్వారా సందేశాలు, చిత్రాలు పంపడం, లేదా వీడియో కాల్స్ చేయడం లాంటివి సైబర్ నేరగాళ్లు చేస్తూ హ్యాకింగ్ కు పాల్పడుతున్నారని పేర్కొంది. స్పైవేర్ ప్రమాదాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్న ఐఓఎస్ డివైజ్లలో 2.25.21.73 కి ముందున్న వర్షన్ డివైజ్‌లు ఉన్నాయని తెలిపింది. అంతే కాకుండా ఐఓఎస్ వాట్సాప్ బిజినెస్ వర్షన్ 2.25.21.78, మ్యాక్ వాట్సాప్ వర్షన్ 2.25.21.78లకు హ్యాకింగ్ ప్రమాదం ఉందని పేర్కొంది.

# వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రత

మనగళం, కర్నూలు క్రైం : కర్నూలులో 730 గణేష్ విగ్రహాల నిమజ్జనం సంధర్భంగా (గురువారం) సెప్టెంబర్ 4 న జిల్లా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు.

బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డిఎస్పీలు, 72 మంది సిఐలు, ఆర్ ఐలు, 146 మంది ఎస్సైలు, 412 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్, 718 మంది పోలీసు కానిస్టేబుల్స్, 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హెూంగార్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరింపజేశామన్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహా నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహనాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపు వాహనాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కెసి కెనాల్ ఘాట్లు, కాలువలకు పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అల్లరి మూకల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు.

నిమజ్జనం సంధర్భంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు: వాహనచోదకులు, ప్రయాణికులు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్బంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు తెలిపారు. అత్యవసర ( 108, ఫైర్ , అంబులెన్సులు, పోలీసు వాహనాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు.

1) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదు. వాహనాల రాక, పోకల నిషేధం ఉంటుంది.

2) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను బళ్ళారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , మద్దూర్ నగర్ సర్కిల్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహనాల రాక, పోకలు ఉంటాయి.

3) ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ , బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్ టీ సీ బస్టాండ్ కు చేరుకుంటాయి.



– జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్

4) హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి , సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్ టీ సీ బస్టాండుకు చేరుకుంటాయి.

5) అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్ టీ సీ బస్టాండ్ చేరుకుంటాయి. నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్, కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి. జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. ఆ ప్లాన్ మరో 15 రోజులు పొడిగింపు

మన గళం, ప్రభుత్వ రంగ టెలీకాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ తన యూజర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టునెలలో ఒక్కరూపాయికే అపరిమిత సేవలను అందిస్తూ.. స్పెషల్ ఆఫర్ తీసుకువచ్చింది. ఆగస్టు 1 నుంచి 31 వరకూ మాత్రమే ఈ ప్లాన్ అందుబాటులో ఉంటుందని ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. తాజాగా ఆ గడువును పొడిగించింది. ఆజాదీ కా ప్లాన్ పేరుతో తీసుకువచ్చిన ఈ ఆఫర్ ను సెప్టెంబర్ 15వ తేదీ వరకూ అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. ఈ ప్లాన్ కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఒక్క రూపాయికే నెలరోజులపాటు అన్ లిమిటెడ్ వాయిస్ కాల్స్, ప్రతిరోజూ 2 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్ లు లభిస్తాయి. అంతేకాదు.. 4 జీబీ సిమ్ ను కూడా ఫ్రీగా అందిస్తోంది బీఎస్ఎన్ఎల్. వినియోగదారుల్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడే కొత్త ప్లాన్స్ తీసుకొస్తోంది బీఎస్ఎన్ఎల్. మిగతా నెట్వర్క్ లలో ఇవన్నీ ఉండే ప్లాన్స్ సుమారు రూ.300 నుంచి ప్రారంభమై రూ.390 వరకూ ఉన్నాయి. బీఎస్ఎన్ఎల్ ఆజాదీ కా ప్లాన్‌ను పొడిగించడంతో యూజర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. రూ.1కే ఈ



సేవల్ని పొందాలంటే యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ లేదా అధికారిక రిటైలర్ ను సంప్రదించాల్సి ఉంటుంది.

# మహిళా క్రికెట్‌పై కాసుల వర్షం భారీగా పెరిగిన వరల్డ్‌కప్ ప్రైజ్‌మనీ



మన గళం, మహిళా క్రికెట్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) కాసుల వర్షం కురిపించనుంది. భారత్, శ్రీలంక క్రికెట్ బోర్డులు మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ వరల్డ్‌కప్ కోసం ప్రైజ్‌మనీని ఐసిసి అనూహ్యంగా పెంచేసింది. పురుషుల 2023 వరల్డకప్ కంటే ఈసారి మహిళల ప్రపంచకప్‌నకు ఆధిక ప్రైజ్‌మనీని కెటాయించడం గమనార్హం. గతంలో మహిళల వరల్డ్‌కప్‌కు కేటాయించిన నగదు బహుమతి కంటే ఈసారి మూడు రెట్లు అధికంగా ప్రైజ్‌మనీని ఐసిసి ప్రకటించింది. ఈసారి వరల్డ్‌కప్ టోర్నమెంట్ ప్రైజ్‌మనీని 13.88 మిలియన్ డాలర్లు కేటాయించింది. గతంతో పోల్చితే ఇది మూడు రెట్లు అధికం. అప్పట్లో 3.5 మిలియన్ డాలర్లను మాత్రమే ఐసిసి ప్రైజ్‌మనీగా ప్రకటించింది. ఈసారి ప్రైన్‌మనీని ఊహించని రీతిలో పెంచింది. వరల్డకప్ విజేతగా నిలిచే జట్టుకు రూ.39.50 కోట్లు ప్రైజ్‌మనీగా అందిస్తారు. రన్నరప్ టీమ్‌కు రూ.19.78 కోట్లు నగదు బహుమతిని అందజేస్తారు. ఇక సెమీస్‌కు చేరే జట్లకు చెరో రూ.9.75 కోట్ల చొప్పున చెల్లిస్తా రు. ఐదు, ఆరు స్థానాల్లో నిలిచే జట్లకు రూ.4.50 కోట్లు, ఏడు, ఎనిమిది స్థానాల్లో నిలిచే టీమ్‌లకు రూ.2.20 కోట్ల చొప్పున అం దిస్తారు. ఇక వరల్డ్‌కప్‌లో ఆడిన ప్రతి జట్టుకు అదనంగా రూ. 2 కోట్లను చెల్లిస్తారు.

# బీసీసీఐ బూమ్రాకు నష్టపరిహారం ఇవ్వాల్సిందే..



మన గళం, భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన ఆండర్సన్–టెండూల్కర్ సిరీస్ తర్వాత ఫాస్ట్ బౌలర్ల వర్క్‌లోడ్ పై చర్చలు ఊపందుకున్నాయి. ఈ టెస్ట్ సిరీస్‌కు ముందుగానే టీమిండియా సెలెక్టర్లు బుమ్రా ఐదు టెస్టుల్లో కేవలం మూడు మాత్రమే ఆడతాడని ప్రకటించారు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్ ముగిసే సమయానికి అదే జరిగింది. ఇప్పుడు టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్, జస్ప్రీత్ బుమ్రాకు నష్టపరిహారం ఇవ్వాలని సూచించారు. టైమ్స్ ఆఫ్ ఇండియా బాంబే స్పోర్ట్ ఎక్స్ఛేంజ్ పోడ్‌కాస్ట్‌లో భరత్ అరుణ్ మాట్లాడుతూ.. జట్టులో ఫాస్ట్ బౌలర్లు సేఫ్‌గా ఉండడం చాలా ముఖ్యం అని అన్నారు. బ్యాట్స్‌మెన్‌లు, స్పిన్నర్లు అన్ని ఫార్మాట్‌లలో ఆడగలరు.. కానీ ఫాస్ట్ బౌలర్లకు ఇది సాధ్యం కాదు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు ముందు బుమ్రా ఐపీఎల్ ఆడకూడదని, అతనికి ఈ సీజన్ నుంచి విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని భరత్ అరుణ్ అన్నారు. జస్ప్రీత్ బుమ్రా లేదా ఇతర ఫాస్ట్ బౌలర్లకు ముఖ్యమైన సిరీస్‌కు ముందు కంప్లీట్ రెస్ట్ ఇవ్వాలని భరత్ అరుణ్ అభిప్రాయపడ్డారు. దీనితో పాటు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వారికి తగిన నష్టపరిహారం కూడా ఇవ్వాలని ఆయన సూచించారు. "బీసీసీఐ ఆటగాళ్లకు ఐపీఎల్‌కు బదులుగా ఈ సిరీస్‌పై దృష్టి పెట్టాలి. దాని కోసం రెడీ అవ్వాలి" అని చెప్పాలని భరత్ అరుణ్ అన్నారు. భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు, బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా ఐదవ టెస్టులో వెన్నులో గాయం అయింది. దీని వల్ల బుమ్రా మూడు నెలల పాటు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఆ తర్వాత ఐపీఎల్ 2025లో తిరిగి అడుగుపెట్టిన బుమ్రా, ముంబై ఇండియన్స్ తరపున 12 మ్యాచ్‌లు ఆడి 18 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లలోనే 14 వికెట్లు సాధించాడు. ఈ సమయంలో అతను రెండుసార్లు ఐదు వికెట్లు కూడా తీసుకున్నాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310